క్లుప్తంగా

ఉచిత గుండె వైద్యశిబిరం



తంగళ్లపల్లి: మండలంలోని చిన్నలింగాపూర్‌లో ఆదివారం కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు నాగరాజ్ 150 మందికి వివిధ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆస్పత్రి హెడ్ గుర్రం కిరణ్, వైద్యసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఒకే దేశం.. ఒకే ఎన్నికపై సమావేశం



నారాయణపూర్‌లో ప్రజలతో సమావేశమైన బీజేపీ నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లో ఆదివారం ఒకే దేశం.. ఒకే ఎన్నిక విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. బీజేపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కోనేటి సాయిలు మాట్లాడుతూ.. ఈ విధానం ద్వారా దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అంతే కాకుండా పాలనపై దృష్టి పెట్టే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. నాయకులు మల్లారపు సంతోష్‌రెడ్డి, పొన్నాల తిరుపతిరెడ్డి, బుగ్గారెడ్డి, కంచర్ల పరుశరాములు, కోనేటి సాయిలు, గాల్‌రెడ్డి, ఉచిది శరత్‌రెడ్డి, చందుపట్ల లక్ష్మారెడ్డి, బొమ్మడి స్వామి, నంది నరేశ్, కిరణ్‌నాయక్, మంతుర్తి శ్రీనివాస్, దొమ్మాటి రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు

వీర్నపల్లి: అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించగా ఎమ్మార్పీఎస్ నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. అడవిపదిరలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గద్దరాసి భగవంతగం ఆధ్వర్యంలో ఆదివారం అంబేడ్కర్ సంఘం సభ్యులు డప్పుచప్పుళ్లతో ర్యాలీ తీశారు. బస్టాండ్ ఆవరణలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అమరుల చిత్రపటానికి నివాళి అర్పించారు. ఇక్కడ ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నరేశ్ మాదిగ, నాయకులు భూమరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

బోయినపల్లి: మండలకేంద్రానికి చెందిన సురకాని మల్లేశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మండల కాంగ్రెస్ నాయకులతో ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.50 వేలు ఆర్థికసాయంగా అందించారు. ఇక్కడ కాంగ్రెస్ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, వైస్ చైర్మన్ వినోద్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి జంగం అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి మహేశ్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాజన్నపేటకు చెందిన నిరుపేద కుటుంబం ఇమ్మడిశెట్టి లీలకు భగవాన్ శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో రూ.30వేలు ఆర్థికసాయం అందజేశారు. సత్యసాయి సేవా సంస్థల మహిళా విభాగం ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు 3 కుట్టుమిషన్లు, 11 మందికి వంటసామగ్రి అందజేశారు.

సన్నాహక సభకు తరలిన నాయకులు

వేములవాడ: ఏప్రిల్ 27న 30 లక్షల మందితో వరంగల్‌లో బీఆర్ఎస్ మహాగర్జన సభను విజయవంతం చేసేందుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన జరిగే సన్నాహక సమావేశానికి పట్టణం నుంచి సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఆదివారం కరీంనగర్‌కు తరలివెళ్లారు. మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, సిరిగిరి రామచంద్రం, జోగిని శంకర్, గోలి మహేశ్, నీలం శేఖర్, పట్టణ ప్రధానకార్యదర్శి కందుల క్రాంతికుమార్, నాయకులు అంజత్ పాషా, మంతె సందీప్, దమ్మ భాస్కర్, అసద్, బొల్గం దేవరాజ్, తదితరులున్నారు.

సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ



గంభీరావుపేట: మండలంలోని శ్రీగాధ, రాజుపేటలో రూ. 35లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన సీసీరోడ్ల నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజం, నవీన్, రమేశ్, బాబు, రాజయ్య, లింగం, బాలరాజు, హన్మండ్లు, నర్సింలు, గోవర్ధన్, భరత్, రాజు, సంజీవ్, రాజు, హరీశ్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ.. పల్లె దవాఖానాలోకి



శిథిలావస్థకు చేరడంతో మూసివేసిన పీహెచ్‌సీ భవనం



పల్లె దవాఖానాలో పీహెచ్‌సీ వైద్య సేవలు

- ఇల్లంతకుంట పీహెచ్‌సీ భవనం మూసివేత
- మండల ప్రజలకు అందని 24 గంటల వైద్యం
- ఎమర్జెన్సీ సేవలకు సిరిసిల్లనే దిక్కు

ఇల్లంతకుంట: ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం శిథిలావస్థకు చేరిందని అధికారులు వైద్యసేవలను పల్లె దవాఖానాకు మార్చారు. పల్లె దవాఖానా భవనం చిన్నగా ఉండడంతో అన్ని రకాల వైద్యసేవలు మండల ప్రజలకు అందడం లేదు. అత్యవసర వైద్యసేవలకు సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి వెళ్లాల్సి వస్తోంది. పీహెచ్‌సీలో మాదిరిగా 24 గంటల వైద్యసేవలు అందడం లేదు. మండలంలో 65 వేల జనాభాకు పల్లె దవాఖానాలో వైద్యసేవలు అందిస్తుండడంపై స్థానికులు పెదవి విరుస్తున్నారు. చేసేదేమీ లేక మండల ప్రజలు సిరిసిల్ల, సిద్దిపేట, కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్తున్నారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో రెండు డాక్టర్ పోస్టులు ఉన్నాయి. ఒక వైద్యుడిని డిప్యూటేషన్‌పై చీర్లవంచకు పంపించడంతో మిగిలిన ఒక్కరితోనే వైద్యసేవలు అందిస్తున్నారు.

1966లో వైద్యసేవలు ప్రారంభం

ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 1966లో ఓ అద్దె ఇంటిలో ప్రారంభించారు. 1972లో ప్రభుత్వ ఆస్పత్రి భవనం పూర్తికావడంతో అప్పటి నుంచి పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందాయి. ఆస్పత్రి భవనం నిర్మించి 55 ఏళ్లు కావడంతో పైకప్పు పెచ్చులూడి పడడం, ముఖ్యమైన గదులు శిథిలావస్థకు చేరడంతో ఈనెల 10న వైద్యసేవలను పల్లె దవాఖానాకు మార్చారు.

టెండర్లు పూర్తికాని 50 పడకల ఆసుపత్రి

ఇల్లంతకుంట పీహెచ్‌సీ భవనం స్థానంలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.17.50 కోట్ల అంచనాలు రూపొందించారు. 2023లో అప్పటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆస్పత్రి శిలాఫలకం వేసి శంకుస్థాపన చేశారు. అయితే ఇప్పటి వరకు టెండర్ ప్రక్రియ పూర్తి కాలేదు. టెండర్లు ఎప్పుడు పూర్తవుతాయో.. 50 పడకల ఆస్పత్రి భవనం ఎప్పటి వరకు పూర్తవుతుందోనని స్థానికులు ఎదురుచూస్తున్నారు.

పల్లె దవాఖానాలో పీహెచ్‌సీ సేవలు



పీహెచ్‌సీలో అందించే వైద్యసేవలను పల్లె దవాఖానాలో అందిస్తున్నాం. నెట్, సిస్టం, అందుబాటులోకి రావడానికి కొద్దిగా టైం పడుతుంది. ఎమర్జెన్సీ కేసులను సిరిసిల్ల ఆస్పత్రికి పంపిస్తున్నాం. నిత్యం ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు వైద్యసేవలు అందుతాయి. 24 గంటల వైద్యసదుపాయం పల్లె దవాఖానాలో లేదు. ఓపీ చూస్తున్నాం. రక్త నమూనాలు సేకరిస్తున్నాం.

– డాక్టర్ జీవనజ్యోతి

పద్మశాలీ సంఘం బలోపేతానికి కృషి



సమావేశమైన పద్మశాలీలు

బోయినపల్లి: మండలంలో పద్మశాలీ సంఘం బలోపేతానికి కృషిచేయాలని మండల పద్మశాలీ సమాజ సేవాసంఘం అధ్యక్షుడు జక్కని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మండలకేంద్రంలో ఆదివారం మండల పద్మశాలీ సమాజ సేవా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యతతోనే పద్మశాలీ సమాజానికి గుర్తింపు లభిస్తుందన్నారు. ద్యావనపెల్లి శ్రీహరి, బిల్ల మల్లేశం, శ్రీపతి శ్రీనివాస్, సత్యం, ఊశాలు, వేముల అశోక్, వేణు, తదితరులు ఉన్నారు.

'సమస్యలు పట్టించుకోని కేటీఆర్'

సిరిసిల్లటౌన్: ఎమ్మెల్యేగా ఓట్లేసి గెలిపించినందుకు సిరిసిల్ల ప్రజలకు ఎమ్మెల్యే కేటీఆర్ న్యాయం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి కోరారు. ఆదివారం సిరిసిల్లలోని కార్మిక భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సిరిసిల్ల తనకు రాజకీయ భిక్ష పెట్టిందని, ఈ ప్రాంత వాసులకు ఏ ఆపద వచ్చినా తానే ముందుంటానని హామీ ఇచ్చారన్నారు. కానీ ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ఈ ప్రాంతాన్ని పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో మాట్లాడాలని డిమాండ్ చేస్తూ బుధవారం కేటీఆర్ క్యాంపు కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా చేయనున్నట్లు తెలిపారు. పవర్లూమ్ కార్మికులు, ఆసాములు, వస్త్రవ్యాపార వర్గాల వారంతా పాల్గొని ధర్నా విజయవంతం చేయాలన్నారు. అజ్జ వేణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు నివాళి



కోనరావుపేట: మండలంలోని కనగర్తిలో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఇక్కడ పీడీఎస్‌యూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బడే స్వామిదాస్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ భూంరెడ్డి, గంగారెడ్డి, దేవరాజు, చందు, మల్లేశం, పర్శరాములు, రఘు తదితరులున్నారు.

నేడు ఆలయ వార్షికోత్సవం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయ వార్షికోత్సవ వేడుకలను సోమవారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా చిన్న మల్లేశం తెలిపారు.

కరీంనగర్‌కు తరలిన బీఆర్ఎస్ నాయకులు



తంగళ్లపల్లి: కరీంనగర్‌కు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఎల్లారెడ్డిపేట నుంచి కరీంనగర్‌కు తరలుతున్న బీఆర్ఎస్ నాయకులు

తంగళ్లపల్లి: కరీంనగర్ జిల్లాకేంద్రంలో జరిగిన ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆదివారం మండలకేంద్రం నుంచి బీఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్, కోడూరి భాస్కర్, మాజీ సర్పంచులు జక్కుల రవీందర్, మాట్ల మధు, జవహర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కోడి అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండలం నుంచి నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, మాజీ ఎంపీపీ పిల్లి రేణుక, మాజీ ఏఎంసీ చైర్మన్లు అందే సుభాష్, కొండ రమేశ్‌గౌడ్, గుల్లపల్లి నర్సింహరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, ముఖ్య నాయకులు ఉన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

తంగళ్లపల్లి: మండలంలోని ఇందిరమ్మకాలనీ టెక్స్‌టైల్ పార్కులో సీసీరోడ్డు నిర్మాణానికి ఆదివారం బీజేపీ నాయకులు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు, ఉపాధ్యక్షుడు పోకల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు సిలివేరి ప్రశాంత్, కిసాన్ మోర్చ నాగుల శ్రీనివాస్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, తదితరులున్నారు.

అందని పునరావాస సేవలు

- ఏడాదిగా లేని నిర్వహణ చార్జీలు
- రవాణా సౌకర్యం లేక రాని దివ్యాంగులు
- దివ్యాంగుల పునరావాస కేంద్రానికి ఆదరణ కరువు



కోనరావుపేటలోని దివ్యాంగుల పునరావాస కేంద్రం

కోనరావుపేట: శారీరక, మానసిక వికలాంగులకు పునరావాసం కల్పించి, వారికి వివిధ రకాల థెరపీలు, వ్యాయామం, ప్రత్యేక విద్యలో శిక్షణ ఇప్పించేందుకు ఏర్పాటు చేసిన వికాసం దివ్యాంగుల పునరావాస కేంద్రం లక్ష్యం నెరవేరడంలేదు. కొన్నేళ్లుగా ఈ కేంద్రానికి నిధులు విడుదల కావడం లేదు. మండలంలోని పలు గ్రామాల నుంచి మండలకేంద్రానికి రవాణా సౌకర్యాలు లేక దివ్యాంగులైన తమ చిన్నారులకు పునరావాస కేంద్రం సేవలు అందడం లేదని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2015లో ఏర్పాటు

మండలకేంద్రంలోని అంకంపేట చౌరస్తాలో 2015లో సెర్ప్ ఆధ్వర్యంలో వికాసం వికలాంగుల పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, ప్రత్యేక విద్యపై శిక్షణ ఇప్పించి, వారిలో మనోస్థైర్యాన్ని నింపాలి. ఇందుకు రూ.3లక్షల విలువచేసే సామగ్రిని కేంద్రానికి అందించారు. ఈ పునరావాస కేంద్రంలో కోనరావుపేట, శివంగాలపల్లి, నిజామాబాద్, ఎగ్లాస్‌పూర్, వెంకట్రావుపేట, నిమ్మపల్లి, వట్టిమల్ల, మరిమడ్ల, మామిడిపల్లి, కనగర్తి గ్రామాలకు చెందిన 30 మంది విద్యార్థులు నమోదై ఉన్నారు.

నిర్వహణ ఖర్చులు లేక సేవలు దూరం

పునరావాస కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు తగిన రవాణా సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారు. పలుగ్రామాలనుంచి కోనరావుపేట మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కూడా లేదు. విద్యార్థులను కేంద్రానికి ఆటోలో తరలించేందుకు సెర్ప్‌నుంచి నెలకు రూ. 20 వేలు అందించేవారు. 2022 ఏప్రిల్ నుంచి అందించకపోవడంతో కొన్ని నెలలు మండలసమాఖ్య నుంచి డబ్బులు సమకూర్చారు. రెండేళ్లుగా ఆటో బంద్ అయింది. విద్యార్థులూ రావడంలేదు. మండలకేంద్రం నుంచి ఇద్దరు, ముగ్గురు విద్యార్థులు కూడా రావడంలేదు. ఇతర గ్రామాలకు చెందిన విద్యార్థులెవరూ రాకపోవడంతో అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో కేంద్రానికి ఆదరణ కరువైందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు.

వసతులు సమకూర్చాలి



దివ్యాంగుల పునరావాస కేంద్రానికి గతంలో చాలామంది విద్యార్థులు వచ్చేవారు. నిర్వహణ కోసం డబ్బులు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. సీఆర్పీ, అక్టివిస్ట్ పోస్టులు కొన్నేళ్లుగా ఖాళీగా ఉన్నాయి. దీంతో మనోప్రగతి సమావేశం, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించడం లేదు. ఆటో సౌకర్యం కల్పిస్తే విద్యార్థులు వచ్చే అవకాశం ఉంది.

– శంకర్, సీసీ

ప్రతిపాదనలు పంపాం



మండలకేంద్రంలోని పునరావాస కేంద్రానికి చిన్నారులను తరలించేందుకు సరైన రవాణా సౌకర్యం లేదు. గతేడాది నుంచి నిర్వహణ చార్జీలు రావడంలేదు. ఈ విషయమై ఉన్నతాధికారులకు విన్నవిస్తాం. మండల సమాఖ్య నుంచి రూ. 50 వేలు ఖర్చుతో కొద్ది రోజులు కొనసాగించాం. నిర్వహణ చార్జీలు వస్తే కేంద్రంలో సమస్యలు పరిష్కారమవుతాయి.

–రాకేశ్, ఏపీఎం, కోనరావుపేట

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం



నందయ్యతో మాట్లాడుతున్న కేటీఆర్

బోయినపల్లి: బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉటుందని బీఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారని సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ విషయంలో మండలంలోని వెంకట్రావుపల్లి మాజీ సర్పంచ్ బూర్గుల నందయ్యను పోలీసులు ఠాణాకు తీసుకెళ్లారని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ క్రమంలో కేటీఆర్ వెంకట్రావుపల్లిలో బూర్గుల నందయ్య ఇంటికి ఆదివారం సాయంత్రం వెళ్లారు. వివరాలను నందయ్యతో పాటు, మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ కేటీఆర్‌కు వివరించారు. ఈ విషయమై కేటీఆర్ ఎస్పీ మహేశ్ బీ గీతేతో ఫోన్లో మాట్లాడారు. తొంటి శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న నందయ్య ఆరోగ్య పరిస్థితి గూర్చి కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, నాగయ్య, గుంటి శంకర్, బోయిని రాజు తదితరులు ఉన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న గుంటి వేణు

సిరిసిల్లటౌన్: జిల్లాలో వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు కోరారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాలవర్షంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. రైతుబంధు, రైతురుణ మాఫీ పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను సర్కారు అమలు చేయాలని కోరారు. నాయకులు జిల్లా రైతుసంఘం అధ్యక్షుడు తీపిరెడ్డి తిరుపతిరెడ్డి, నాయకులు సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ మోడల్ హౌస్ స్థలం మార్చండి



ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

బోయినపల్లి: మండలపరిషత్ కార్యాలయం ఎదుట నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం వేరే చోట చేపట్టాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధికారులకు సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మిస్తున్న ప్రదేశాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయం పక్కకే మోడల్ హౌస్ నిర్మించడంతో కార్యాలయం కళ లేకుండా పోతోందని, పార్కింగ్‌కు ఇబ్బందవుతుందన్నారు. మరో చోట నిర్మించాలని హౌజింగ్ డీఈ సాజిద్‌ను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి జంగం అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి మహేశ్‌రెడ్డి, మాజీ సర్పంచు సంబ లక్ష్మీరాజం, పిట్టల రమేశ్, ఏనుగుల ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్ గౌడ్

వీర్నపల్లి: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా మండలంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. డీవైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు మల్లారపు అరుణ్ కుమార్, ప్రశాంత్‌లు మాట్లాడుతూ... మూడు రోజులు జరిగిన పోటీల్లో ఫైనల్‌లో అడవిపదిర జట్టు విజేతగా నిలిచిందన్నారు. రన్నరఫ్‌గా బంజార జట్టు నిలిచాయన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం బైక్‌ర్యాలీని సీఐ శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కల్యాణ్ డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేశ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపల్లి మనోజ్ కుమార్, నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లకు పాల్పడుతూ.. ఎంతోమంది డబ్బులు పోగొట్టుకుంటున్నారని, మోసపూరితమైన యాప్‌లకు యువత, ప్రజలు దూరంగా ఉండాలని సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రమాకాంత్ అన్నారు. మండలకేంద్రంలోని పాత బస్టాండ్‌లో ఆదివారం బెట్టింగ్ యాప్‌ల మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న మోసపూరిత ప్రకటనలను నమ్మవద్దని సూచించారు. ఇలాంటి ప్రకటనలపై పోలీసులను ఆశ్రయించాలన్నారు. సైబర్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



వేములవాడ : సమావేశమైన పూర్వ విద్యార్థులు

వేములవాడ: వేములవాడ ప్రభుత్వ హైస్కూల్‌లో 1974–75లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పట్టణంలోని ఆర్యవైశ్య నిత్యాన్న సత్రంలో జరిగింది. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2008–09లో పదో తరగతి చదివిన విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1974–75లో చదివిన పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆర్యవైశ్య మినీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని తమకు పాఠాలు బోధించిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ప్రతాప రామకృష్ణ, వేణుగోపాల్‌రావు, శివప్రసాద్, జక్క నిరాజు తదితరులు ఉన్నారు.



ఇల్లంతకుంట: సమావేశమైన పూర్వ విద్యార్థులు

సీసీ కెమెరాలు ఏర్పాటు

ఎల్లారెడ్డిపేట: బండలింగంపల్లిలోని శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయంలో గ్రామస్తులు ఆదివారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన లైన్‌మెన్ ఉత్తం రాములు, బైరగోని నర్సాగౌడ్‌లు సీసీ కెమెరాలు సమకూర్చగా, మూడు కెమెరాలను ఆలయంలో ఏర్పాటు చేశారు.